

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

జన హృదయ నేత వైయస్సార్ అమరత్వం అజరామరం



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 248 పేజీలు - 08 వెల - 05/- గురువారం 03-09-2026


# ఉత్తరాంధ్రలో గోదావరి జలాల పండగ



- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- పాయకరావుపేట వద్ద నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- ఇక ఉత్తరాంధ్రకే వలసలు వస్తాయన్న ముఖ్యమంత్రి
- గోదావరి జలాలు తీసుకొచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు





దశాబ్దాల కాలం నాటి కల సాకారమైంది. ఉత్తరాంధ్ర బీళ్లకు జీవం పోసేందుకు గోదారమ్మ పరవళ్లు తొక్కుతూ తరలివచ్చింది. ఈ చారిత్రక ఘట్టంతో పులకించిపోయిన ఉత్తరాంధ్ర రైతులు, ప్రజలు.. తమ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనసారా కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి గోదావరి జలాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి, ఈ అపూర్వ ఘట్టానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. బుధవారం పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఉత్తరాంధ్ర భూముల్లోకి అడుగుపెట్టిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి,

మిగతా 2లో

# 72 వేల నియామకాలు చేపట్టాం

1000 రోజుల్లో సంక్షేమానికి లక్షా 76వేల కోట్లు ఖర్చు

- అప్పులు చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నాం
- ప్రజల కోరిక మేరకే ప్రజా ప్రభుత్వం పాలన
- పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి 72 వేల నియామకాలు
- ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- బీఆర్ఎస్ ప్రజలను రెచ్చగొడుతోందని మంత్రి విమర్శ



హైదరాబాద్: ప్రజల కోరిక మేరకు ప్రజాప్రభుత్వం పాలన చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 3475 రోజుల్లో చేసిన 8లక్షల 20వేల కోట్లు అప్పులకు ప్రతి నెలా రూ. 6500కోట్లు అప్పు చెల్లిస్తూనే సంక్షేమం అభివృద్ధి పథకాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బుధవారం సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్. వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్,ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ బిజెపి ఏకమై ప్రభుత్వానికి అడ్డుతగులుతున్నా సంక్షేమాన్ని ఆపలేదన్నారు. బిఆర్ ఎస్ హయాంలో తీసుకొచ్చిన మంచి కార్యక్రమాలను

మిగతా 2లో



2

# కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల
- కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శ
- రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం కనిపిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇది వెయ్యి రోజుల పాలన కాదని.. 'పీడన' అని వ్యాఖ్యానించారు.

మొక్కలే మానవుడి

# జీవిత నేస్తాలు



- రాబోయే 20 ఏళ్లలో ఏపీ పచ్చగా కళకళలాడుతుంది
- పిల్లలకు మొక్కలు నాటడం, పెంపకం అలవాటు చేయా

*చిలకలూరిపేట ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ స్కూలులో 'వన క్షేమం -- జన క్షేమం' కార్యక్రమంలో మొక్కలు నాటి, ప్రసంగించిన ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ శ్రీ కొణిదల నాగబాబు*

'పెద్ద బాలశిక్షలో చెప్పినట్లు... పది బావులు ఒక చెరువులతో సమానం. పది చెరువులు ఒక మంచి నీటి సరస్సుతో సమానం. పది సరస్సులు ఒక బిడ్డతో సమానం. అలాంటి పది మంది ఉత్తమ బిడ్డలతో సమానం ఓ చెట్టు. పర్యావరణంలో వచ్చే మార్పులను, మన జీవన విధానాన్ని, జీవన ప్రమాణాలను పెంచే గొప్ప శక్తి చెట్లకు ఉంద'ని ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ శ్రీ కొణిదల నాగబాబు గారు అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం ఇవ్వడానికి సమష్టిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణలో పాలు పంచుకుందాం అని పిలుపునిచ్చారు. చిలకలూరి పేటలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూలులో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో 'వన క్షేమం -- జన క్షేమం' కార్యక్రమంలో భాగంగా శ్రీ నాగబాబు గారి ఆధ్వర్యంలో స్కూలు పిల్లల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "సమాజానికి ఏదైనా చేయాలనే తపతో మొక్కలను పెంచడం, వాటి వల్ల వచ్చే ప్రయోజనాలను చిన్నారులకు ఎన్నో విషయాలు చెప్పేవాడిని. నా మీద నమ్మకంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ రాష్ట్రం పచ్చగా కళకళలాడేలా చేయాలన్నదే నా లక్ష్యం.

మిగతాది 2లో

వైఎస్సార్ వర్ధంతికి కుటుంబ

# సభ్యుల నివాళి

వైఎస్సార్ ఘాట్‌లో జగన్, షర్మిల నివాళులు

- వేర్వేరుగా నివాళు లర్పించిన అన్నాచెల్లెళ్లు
- జగన్‌ను ఆప్యాయంగా ముద్దాడిన విజయమ్మ
- వైఎస్సార్ సేవలను గుర్తుచేసుకున్న షర్మిల



2

వైఎస్సార్ వర్ధంతి వేళ పలువురు నివాళి అర్పించారు. వైఎస్సార్ 17వ వర్ధంతి వేళ ఆయన తనయుడు మాజీ సీఎం జగన్ కుటుంబ సభ్యులతో కలిసి తన తండ్రి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తండ్రికి నివాళి అర్పించి..ఉద్వేగానికి లోనయ్యారు. తల్లి విజయమ్మ అక్కడే కుమారుడిని ఆప్యాయంగా ముద్దాడారు. అదే విధంగా పీసీసీ చీఫ్ షరమిల సైతం తల్లితో పాటుగా వైఎస్సార్ కు నివాళి అర్పించారు. ప్రజల గుండెల్లో వైఎస్ ఇంకా బతికే ఉన్నారని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, మాజీ సీఎం జగన్ .. కుమార్తె, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వేర్వేరుగా నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం మొదట వైఎస్ జగన్, వైఎస్ భారతి నేరుగా ఘాట్‌కు చేరుకున్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- అర్హులందరికీ నేతన్నల సేవలో అందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్దిదారులను ఎంపిక చేయండి
- వీలైనంత వేగంగా రెండో విడత ఆర్థిక సాయం అందజేయా

అమరావతి : చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడుకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్దిదారులను ఎంపిక చేసి, ఆర్థిక సాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షో రూమ్ ల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల అమ్మకాలు పెంచాలని,

మిగతాది 2లో



2

# వరదల్లో కైలాస యాత్రికులు!

- నేపాల్ వరదల్లో పలువురు కైలాస యాత్రికులు గల్లంతు
- లభ్యం కాని హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై కుటుంబం
- మరో యాత్రికుడు ధన్‌పాల్ రెడ్డి కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపు

కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన పలువురు తెలుగు యాత్రికులు నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో గల్లంతయ్యారు. వీరిలో ప్రవాస భారతీయులు కూడా ఉండటంతో

# కూకట్‌పల్లిలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



- నేడు (సెప్టెంబరు 2) పవన్ కల్యాణ్ పుట్టినరోజు
- తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన హీరో సాయి దుర్గా తేజ్
- చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, పవన్ మేనల్లుడు సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అభిమానులు, జనసేన కార్యకర్తల మధ్య ఆయన ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

మిగతాది 2లో

# జీడీపీ వృద్ధిపై విమర్శలకు గోయల్ కౌంటర్

-ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌పై పరోక్ష విమర్శలు

-పాత, కొత్త డేటా సిరీస్‌లను పోల్చడం సరికాదన్న కేంద్రమంత్రి



2

# వైయస్ఆర్ సేవలు మరువలేనివి



మహానంది, పల్లె వెలుగు జనహృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలు మరువలేనివని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్ ఎనలేని సేవలందించిన మహోన్నత వ్యక్తి అన్నారు. సీఎంగా వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ విశేష కృషి చేశారని కొనియాడారు.రైతుల కోసం ఉచిత విద్యుత్, అత్యవసర వైద్య సేవలు108,104,ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కెవిఆర్ మహేశ్వరరెడ్డి, నాయకులు కందుల వెంకట సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి ప్రతాపరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్సార్.. అక్కరెడ్డిపల్లెలో

# ఘనంగా 17వ వర్ధంతి

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 2 (పల్లె వెలుగు ):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని పోరుమామిళ్ల



మండలం అక్కరెడ్డిపల్లె గ్రామంలో వైఎస్సార్ అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మేరెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నాయకులు, అభిమానులు స్మరించుకున్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ఆయన ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ భౌతికంగా దూరమైనా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల కోసం చేసిన సేవలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయాయని నాయకులు అన్నారు. రైతులు, పేదలు, సామాన్య ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయపాటి రవికుమార్ ఎంపీటీసీ, బాలకృష్ణ, రవీంద్రారెడ్డి, చిత్తా సుబ్బిరెడ్డి, యోహాను, దస్తగిరి, కిషోర్, రాజా, ఓబయ్య, గురయ్య, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశంలో ప్రజాప్రతినిధులకు సన్మానం

దొర్నిపాడుసెప్టెంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైనదొర్నిపాడు ఎంపీడీవో



కార్యాలయం నందు బుధవారం ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో చివరి మండల సర్వసభ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశం సందర్భంగా ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీ,



జెడ్పీటీసీ ,ఎంపీపీ లపదవీకాలం ముగుస్తున్నందున వీరికి ఘన సన్మానం చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరి పదవీకాలం ఈనెల 22, 25 తేదీలలో ముగుస్తుందన్నారు చివరి సర్వసభ సమావేశం ఏర్పాటుచేశామన్నారు, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరై గ్రామాల్లో జరిగినఅభివృద్ధిపనులనివేదికలనుసభలో చదివి వినిపించారు ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి మండలానికి ఎన్ని గృహాలు మంజూరుఅయ్యాయి అనిగృహ నిర్మాణఅధికారులను ప్రశ్నించారు,అదేవిధంగా ప్రత్యామ్నాయంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఆయన ఉపాధి సిబ్బందిని కోరారు, అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ పూడికతో నిండిపోయిన బావుల్లోని బురద మట్టిని తీసివేసి శుభ్రం చేయాలని కోరారు, పి ఆర్ ఏ ఈ కొండారెడ్డి మాట్లాడుతూ రైతుల పొలాలకు వెళ్లేందుకు పంట కాలువలు, మోరీలు, కల్వర్టులు అదేవిధంగా పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రస్తాలను ఏర్పాటు చేసుకోవడానికి ఫిబ్రవరి మార్చి నెలలో ప్రభుత్వం అనుమతులు ఇస్తుందన్నారు సభ ఆలస్యంగ ప్రారంభమైన ఏ సమస్య లేకుండా సాఫీగా సాగింది ,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర, వ్యవసాయ అధికారినిప్రమీల,చంద్రమౌళి శివప్రసాద్ ఏవో ప్రకాష్ ,అనీఫా ఐకెపి బాబు ,ప్రభాకరమ్మ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు

# జన హృదయ నేత వైయస్సార్ అమరత్వం అజరామరం

**హంద్రీ--నీవా జలాలతో దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి జలాభిషేకం**

**పేదరికంపై సంక్షేమ అస్త్రం సంధించిన మహోన్నత వ్యక్తిత్వం: మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తెలుగు నేలపై సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చెప్పి, బడుగు, బలహీన వర్గాల గుండెల్లో చిరునవ్వులు పూయించిన ప్రజా నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఉద్ఘాటించారు. ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు.

మహానేత డాక్టర్ వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కల్లూరు అర్బన్ పరిధిలోని షరీన్‌నగర్‌లో 29వ వార్డు మాజీ కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి, నగర యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి సంయుక్త సారథ్యంలో సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి, రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న వైయస్సార్ సంకల్పానికి ప్రతీక అయిన హంద్రీ--నీవా సుజల స్రవంతి జలాలతో ఆయన విగ్రహానికి శాస్త్రోక్తంగా జలాభిషేకం చేశారు. అనంతరం గజమాలతో ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... రైతన్న రుణం తీర్చుకున్న జలయజ్ఞం: సీమ రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో డాక్టర్ వైయస్సార్ చేపట్టిన జలయజ్ఞం ఫలితమే నేడు కళ్లముందు సాక్షాత్కరిస్తున్న హంద్రీ--నీవా జలాలని, ఆ పవిత్ర జలాలతో ఆయన విగ్రహాన్ని అభిషేకించడం భావోద్వేగభరితమైన గౌరవమని పేర్కొన్నారు.

చరిత్ర సృష్టించిన సంక్షేమ పాలన: ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కేవలం కార్యక్రమాలు కావని, లక్షలాది పేద కుటుంబాల తలరాతలను మార్చిన సంక్షేమ విప్లవాలని గుర్తుచేశారు.

వైయస్సార్ ఆశయ సాధనే ధ్యేయం: ప్రజా క్షేత్రంలో నిలిచి పోరాడటమే వైయస్సార్ నేర్పిన పాఠమని, ఆయన చూపిన బాటలోనే వైఎస్సార్‌సీపీ ప్రజా పక్షపాతిగా నిరంతరం ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

ఈ సంస్మరణ సభలో మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలు, కల్లూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అశేష వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేతకు ఘనంగా అంజలి ఘటించారు.

# పాఠశాలల మౌలిక వసతుల పనుల నమోదులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.

- క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాఠశాలలను సందర్శించి హెచ్‌ఎంలతో సమన్వయం చేసుకోవాలి.
- పూర్తయిన పనుల వివరాలను ఫోటోలతో సహా తక్షణమే పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి క్లోజ్ చేయాలి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో జిల్లా పనితీరు మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్‌లో ఉన్న డేటా ఎంట్రీ, స్టేటస్ అప్‌డేట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి 'మన బడి – మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిపై విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సైట్ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పాఠశాలల మౌలిక వసతుల కాంపోనెంట్లకు సంబంధించిన డేటా ఎంట్రీలో జిల్లా పనితీరు ఆశించిన స్థాయిలో లేదన్నారు. పాఠశాలల్లో పనులు పూర్తయినప్పటికీ వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తయిన ప్రతి పనికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఫోటోలతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన పనులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమకు కేటాయించిన 'మన బడి – మన భవిష్యత్తు' లాగిన్ ద్వారా పరిశీలించి, పనులు పూర్తయినట్లు క్లోజ్ ఆప్షన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పని పూర్తయినట్లు ధ్రువీకరించేందుకు నిబంధనల మేరకు మూడు వైపుల నుంచి స్పష్టమైన ఫోటోలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన పనులను గుర్తించి, వాటి వివరాలు సరైన విధంగా పోర్టల్‌లో నమోదయ్యేలా చూడటంలో క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది కీలక బాధ్యత వహించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను వ్యక్తిగతంగా సందర్శించి, ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో పూర్తయిన అన్ని కాంపోనెంట్లకు సంబంధించిన పనుల వివరాలను సమగ్రంగా అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతులు, మేజర్, మైనర్ రిపేర్లు, విద్యుదీకరణ పనులు, తాగునీటి సదుపాయాలు, ఆర్‌ఓ ప్లాంట్ల ఏర్పాటు, ఫర్నిచర్, డ్యూయల్ డెస్క్‌ల ఏర్పాటు, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటు, పాఠశాలల పెయింటింగ్ పనులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయి ఉంటే వాటి ప్రస్తుత స్థితిని పరిశీలించి, అవసరమైన ఫోటోలను అప్‌లోడ్ చేసి, సంబంధిత లాగిన్‌లలో స్టేటస్ అప్‌డేట్ చేసి క్లోజ్ చేయాలని పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్ అండ్ బి, సమగ్ర శిక్ష (ఎస్ ఎస్ ఏ), గిరిజన సంక్షేమ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు పూర్తయినప్పటికీ పోర్టల్‌లో వివరాలు ఎందుకు నమోదు కాలేదో సంబంధిత అధికారులు పరిశీలించి, పెండింగ్ కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డి ఈ ఓ, ఎం ఈ ఓ లు ఇంజనీరింగ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, మండలాల వారీగా పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, సంబంధిత ఏ ఈ లాగిన్‌లో కూడా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి, డేటా ఎంట్రీలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఓ యువతా గమ్యం వైపు సాగిపో

పల్లె వెలుగు:ఓ యువత మాటల మధ్యన బంధీ





కాకుపట్టుదల సంకల్పంతో లక్ష్యసాధనా ప్రక్రియలో భాగస్వామివైగమ్యం వైపు సాగిపో.ఓ యువత మాటల కోటలు దాటిరామౌనపు బంధాలు తెంచుకో చేతుల్లో నీ సత్తా చాటడానికి నైపుణ్య కదిలికవై చైతన్య శక్తిగా నువ్వు ముందుకు సాగు.ఈ పనిని నేను రేపు మొదలుపెడతాను నేనింకా సిద్ధంగా లేను నేను మారను నేను ఇలాగే ఉంటాను.ఈ జన్మకు ఇంతే ఈ పని నాతో కాదు అనే నైరాశ్యం ఇవన్నీ కేవలం మాటలు కాదు.మిత్రమా! నీపురోగతిని అడ్డుకునే అడ్డుగోడలు.ఓ యువతా మాటల మధ్యన బంధీగా ఉండకు పనిని ప్రారంభించు ముందు ఆలోచనలకే పరిమితం కాకు కాలం ఎవరికోసం ఆగిపోదు.నీఅడుగులు వెనక్కు పడనీయకుఅవెనుక ఉంటే వెనుక బడిపోతావు

యువతరమా? మేలుకో?మొద్దు నిద్రను సోమరితనాన్ని వీడు నిత్య చైతన్యంతో మార్పుకు మార్గదర్శివై ముందడు వేయాలి.నిత్య నూతన సృజనతోఆత్మనిర్భరతతో అడుగులువేయాలి.అభివృద్ధికి అడ్డాగాఎదగాలి వృద్ధికి చోదక శక్తివి కావాలి .ఆర్థిక వ్యవస్థలో ఉపాధి ఉత్పాదకత ఆధాయసృష్టి ఆర్థిక సామాజిక పంపిణీ జరిగి జీవన నాణ్యతను పెంచాలి.సుస్థిరాభివృద్ధే ధ్యేయంగా యువత ముందుకు సాగాలి.నశవ సమాజపు నిర్మాణ శిల్పివి నీవే కావాలి.నీప్రతిభకు పదును పెట్టుకో అడ్డంకులు ఎదురైతే ఆగకు సమస్యలను చూసి పారిపోకు.ఆందోళనల్లో కుంగిపోకు

అడ్డంకులను అధిగమిస్తేనే ప్రగతి సవాళ్లను గెలిస్తేనే పురోగతి కష్టాలు చీకటిని చీల్చుకుంటూ ఆత్మవిశ్వాసం వెలుగులను నింపుతూవిజయాన్ని సొంతం చేసుకో వాయిదా వేసే అలవాటు మారకూడదనే మొండితనంనీఎదుగుదలకు శత్రువులు!కేవలం మాటలతో కాకుండా చేతులతో అడ్డంకులను తొలగించుకుంటూ సాగినప్పుడే నిజమైన పురోగతి సిద్ధిస్తుంది.నీ సంకల్పమే నీ గెలుపుకుతొలి అడుగు కావాలి.నీ విజయాలే సమాజానికి వెలుగు దివ్వె కావాలి.చీకటిని పారదోలాలి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత చోదక శక్తిగా ఎదగాలి .నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ వికాస వేదిక తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత కాలమిస్ట్ కరీంనగర్.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్,

## 17వ వర్ధంతి సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఘన నివాళులు,





ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 ఎమ్మిగనూరు పట్టణం అధికారంలోకి వస్తారు పాలన చేస్తారు. కాలగమనంలో కనుమరుగవుతారు. కానీ కొందరు నాయకులు మాత్రం ప్రజల జీవితాల్లో మార్పుకు కారణమై, వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు. అలాంటి అరుదైన ప్రజానాయకుడే మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి.

పేదవాడి కన్నీటిని తన కన్నీటిగా భావించి, రైతు కష్టాన్ని తన బాధ్యతగా తీసుకుని, సామాన్యుడి ఆరోగ్యం, విద్య, ఉపాధి, సాగునీరు వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్సార్ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన భౌతికంగా మనకు దూరమై సంవత్సరాలు గడిచినా, ఆయన పేరు వినగానే పేదల ముఖాల్లో కనిపించే ఆత్మీయత, రైతుల హృదయాల్లో కనిపించే నమ్మకం ఆయన ప్రజా జీవితానికి నిదర్శనం.

వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ "= అంటే ఒక పేరు కాదు.. ఒక చరిత్ర. పేదల జీవితాల్లో భరోసా నింపిన నాయకుడు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన నేత. ప్రజల ఆరోగ్యం, విద్య, ఉపాధి, సాగునీటి కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానేత" అని కొనియాడారు.

వైఎస్సార్ పాలనలో అమలైన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ?2 కిలో బియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో ఒక కొత్త భరోసాను నింపాయి. ముఖ్యంగా పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అందని ద్రాక్షగా మారకుండా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య భరోసా కల్పించడం ద్వారా వైఎస్సార్ కోట్లాది కుటుంబాలకు అండగా నిలిచారు.

రైతు సంక్షేమం విషయంలోనూ వైఎస్సార్ ప్రత్యేక ముద్ర వేశారు. రైతుకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాయలసీమ వంటి కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు.

హంద్రీ--నీవా, గాలేరు--నగరి, వెలిగొండ, తెలుగుగంగ, గుండ్రేవుల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలన్న ఆయన సంకల్పం ఈ ప్రాంత ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచింది. కరువు నేలలో నీటి చుక్క కోసం ఎదురుచూసే రైతు పొలానికి నీరు చేరాలని ఆయన కలలు కనడం ఆయనకు రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

వైఎస్సార్ రాజకీయ ప్రస్థానంలో మరో గొప్ప లక్షణం పేదవాడి పట్ల ఆయనకున్న ఆత్మీయత. సంక్షేమం అనేది కేవలం ప్రభుత్వ పథకం కాదని, అది పేదవాడి జీవితంలో భరోసా కల్పించే సాధనమని ఆయన పాలన ద్వారా చూపించారు. అందుకే వైఎస్సార్ పేరు కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక సంక్షేమ ప్రతీకగా ప్రజల మనసుల్లో నిలిచిపోయింది.

అదే సంక్షేమ వారసత్వాన్ని కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడంతో పాటు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు, జగనన్న కాలనీలు వంటి అనేక వ్యవస్థాగత మార్పులను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.

వైఎస్సార్ చూపిన బాటను, జగనన్న కొనసాగించిన సంక్షేమ మార్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, ప్రజల కోసం నిరంతరం పనిచేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే వరకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు.

వైఎస్సార్ వర్ధంతిని కేవలం పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమంగా కాకుండా, ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆచరణలో పెట్టే రోజుగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలు, అనాథలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారా వైఎస్సార్ సేవా స్ఫూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

నిజానికి వైఎస్సార్ అంటే ఒక వ్యక్తి కాదు... ఒక భావన. వైఎస్సార్ అంటే ఒక నాయకుడు కాదు... ఒక నమ్మకం. వైఎస్సార్ అంటే ఒక పాలన కాదు... పేదవాడి జీవితంలో భరోసా. ఆయన చేసిన సేవలు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, రైతుల కోసం తీసుకున్న నిర్ణయాలు, రాయలసీమ అభివృద్ధి కోసం చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. భౌతికంగా వైఎస్సార్ మన మధ్య లేకపోయినా. పేదల గుండెల్లో ఆయన ఎప్పటికీ సజీవంగానే ఉంటారు. అందుకే వైఎస్సార్‌కు నిజమైన నివాళి పూలమాల కాదు... పేదవాడి ముఖంలో చిరునవ్వు. రైతు పొలంలో పచ్చని పంట. నిరుపేద కుటుంబంలో ఆనందం. విద్యార్థి చేతిలో విద్యావకాశం. అనారోగ్యంతో ఉన్న పేదవాడికి వైద్య భరోసా.

# కడిమెట్లలో మొదలైన అభివృద్ధి జోరు.

**రైతుల చేతుల్లో కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు,,**







ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్‌బుక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లో ప్రభుత్వ లోగో, క్యూఆర్ కోడ్, చుట్టుపక్కల భూముల హద్దులు, ఎల్పీఎ నంబర్లు వంటి పూర్తి వివరాలను పొందుపరిచి రైతులకు మరింత భద్రత, పారదర్శకత కల్పించారు. గతంలో రాజకీయ ఆధిపత్యానికి పేరుగాంచిన కడిమెట్లలో ఇప్పుడు రాజకీయాలు కాదు. అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా! అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ చూడం.. ప్రాంతం చూడం.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ విధానం!" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్-6 సంక్షేమ పథకాల ద్వారా కడిమెట్ల ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరిస్తూ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకల లబ్ధిదారుల పేర్లను స్వయంగా చదివి వినిపించారు. ఎన్నికలప్పుడు కనిపించే రాజకీయాలు కాదు.. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ఇది! రైతుల భూమికి భద్రత.. ప్రతి కుటుంబానికి సంక్షేమం.. ప్రతి గ్రామానికి అభివృద్ధి ఇదే కూటమి ప్రభుత్వం.. ఇదే ఎమ్మెల్యే డా. బీవీ జయ నాగేశ్వర రెడ్డి పాలనఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ, ఎమ్మిగనూరు మండల ఎంఆర్ఓ, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు మరియు డైరెక్టర్లు, ఎంపీడీఓ, రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# కుివైట్‌లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

# శీలం శెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సంబరాలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 2( పల్లె వెలుగు) జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప




ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కువైట్‌లోని కైతాన్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు శీలం శెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పాల శివయ్య, సుంకే మోహన్, మల్లికార్జున, నాగేష్, తుమ్మలగుంట తుమ్మలగుంట్ల శివ, చింతల రవి శేఖర్, బైరి శెట్టి గురుప్రసాద్, మూసూరి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి.

**● మాక్‌డ్రిల్ లను తరచూ నిర్వహించాలి జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలోని కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు నిర్దేశించిన నిబంధనల ప్రకారం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కర్మాగారాల యాజమాన్యాల ప్రతినిధులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, కర్మాగారాల్లో ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించి, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన కార్యాచరణపై సంబంధిత ప్రతినిధులను ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు. కర్మాగారాల్లో మాక్‌డ్రిల్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాటిలో అగ్నిమాపక, పోలీస్, అత్యవసర సేవల విభాగాల అధికారులు, సిబ్బంది కూడా భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మాక్‌డ్రిల్ల ద్వారా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత మేరకు నివారించేందుకు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.

అంతకుముందు ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఐ. నారాయణ రెడ్డి జిల్లాలోని కర్మాగారాల పరిస్థితి, భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరించారు. జిల్లాలో మొత్తం 32 కర్మాగారాలను ప్రమాదకర కర్మాగారాలుగా గుర్తించామని, వీటిలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారాన్ని అత్యధిక తీవ్ర ప్రమాదకర కర్మాగారంగా గుర్తించినట్లు తెలిపారు. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో తరచుగా సేఫ్టీ కార్యక్రమాలు, భద్రతా శిక్షణలు, మాక్‌డ్రిల్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది సమర్థవంతంగా స్పందించేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. సమావేశంలో వివిధ కర్మాగారాల ప్రతినిధులు తమ తమ పరిశ్రమల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అత్యవసర నిర్వహణ ప్రణాళికలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ శాఖ, మున్సిపల్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా అగ్నిమాపక అధికారి, ఏపీఎస్పీడీసీఎల్, సూపరింటెండెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, వ్యవసాయ, రవాణా తదితర శాఖల అధికారులు, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2: బండి ఆత్మకూరు తహసిల్దారు కార్యాలయంలో




రెవెన్యూ సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల వేతనాలను ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా సవరించేందుకు పే రివిజన్ కమిషనర్ ను నియమించకుండా రెండు సంవత్సరాలుగా జాప్యం చేస్తుందని అన్నారు. ఈ కారణంగా పిఆర్సి కమిషనర్ను నియమించి 12వ పిఆర్సి ప్రకటన ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పే రివిజన్ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉద్యోగులపై పెరుగుతున్న ఆర్థిక బహరాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటీరియమ్ రిలీఫ్ ను మంజూరు చేయాలని అన్నారు. ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు మాసాలకు ఓసారి ఉద్యోగులకు రావాల్సిన 5 పెండింగ్ డి ఏ లను ప్రకటించి బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు నేషనల్ మరియు ఏఏఎస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని అన్నారు. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, సంక్షేమ పథకాలలో వారిని భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ రెవిన్యూ సిబ్బంది గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

# రామాపురంలో పాస్ పుస్తకాల పంపిణీ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో బుధవారం తహసిల్దార్ పద్మావతమ్మ మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో రి సర్వే జరిగిన అనంతరం 850 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పాసుపుస్తకాల విషయములో ఏదైనా అభ్యంతరాలు ఉంటే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్ దగ్గర ఉన్న దివంగత నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి తెలిపారు .



ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈరోజు పేద ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అది ఒక్క వైఎస్.రాజశేఖర్ రెడ్డి వల్లనే అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ తిరుగుతుంది అంటే అది ఒక్క దివంగత నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి వల్లనే జరిగిందని తెలిపారు . రైతులకు పేద ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే వ్యక్తి దివంగత నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, నంద్యాల జిల్లా ఇంచార్జి చాకలి పుల్లయ్య, మాజీ పీసీ సి జనరల్ సెక్రటరీ చింతల మోహన్ రావు, జిల్లా అధ్యక్షుడు పబ్బతి అబ్రహం, ఆనంద రావు, దాసరి మధు, దాసరి మూర్తి, వాసు, సుబ్బయ్య, అబ్దుల్ కలాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహాల సైజును తగ్గించండి




బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 2: గ్రామాలలో వినాయక విగ్రహాల సైజులను తగ్గించాలని తాసిల్దార్ పద్మావతమ్మ ఎస్సై జగన్మోహన్ సూచించారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం వినాయక విగ్రహాల ఆర్గనైజర్లతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. విగ్రహాలు మట్టితో తయారు చేసినవి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం నీటి ఎద్దడి ఉన్న కారణంగా నిమజ్జన కార్యక్రమానికి ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. పోలీసులు సూచించిన విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో అధికంగా విగ్రహాలు నెలకొల్పకుండా, మితంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిమజ్జన కార్యక్రమానికి డి జేలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. నిమజ్జన కార్యక్రమం నిర్వహించే రోజు చర్చీలు మసీదుల వద్ద డప్పులు వహించరాదని అన్నారు. సూచించిన నిబంధనల మేరకు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకొని పోలీసులకు సహకరించాలని తాసిల్దార్ పద్మావతమ్మ ఎస్ఐ జగన్ మోహన్ ఆర్గనైజర్లకు సూచించారు.

## విద్యార్థులు సొంత ప్రణాళికలతో ముందుకు సాగాలి

-మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మురళీకృష్ణ..

పాణ్యం సెప్టెంబరు 02 పల్లె వెలుగు : విద్యార్థులు తమ సొంత ప్రణాళికలతో ముందుకు సాగాలని కాకినాడ జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువు పైనే దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. డ్రగ్స్ కు బానిస కారాదన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలను వమ్ముచేయరాదన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక విద్యను అందించడంలో ఎల్లప్పుడూ తమ కళాశాల సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా క్వాంటం టెక్నాలజీ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన కళాశాలగా ఆర్జీఎం గుర్తింపు పొందింది అన్నారు. వచ్చే ఐదు దశాబ్దాల పాటు విద్యార్థులకు అవసరమయ్యే సాంకేతిక విద్యను ఇప్పటినుంచే తమ కళాశాల ద్వారా అందించే దిశగా అవసరమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జయ చంద్రప్రసాద్, అడ్వైజర్ డాక్టర్ తులసి రామ్ దాస్, కోఆర్డినేటర్ డాక్టర్ లెనిన్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కర్నూలును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతాం

- తొలి విడతగా 30 ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం
- కర్నూలులో త్వరలో 'వేస్ట్-టు-ఎనర్జీ', సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు
- మంత్రి టీజీ భరత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్









పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టం చేసి, ఇంటింటికీ వెళ్లి తడి--పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించడం ద్వారా కర్నూలును ఆదర్శ స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక చారిత్రక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు నగరపాలక సంస్థకు ప్రభుత్వం కేటాయించిన 30 ఎలక్ట్రిక్ ఆటోలను కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసులతో కలిసి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రవేశపెట్టామన్నారు. నగరానికి ప్రభుత్వం మొత్తం 91 ఈ-ఆటోలను మంజూరు చేయగా, తొలి విడతగా 30 అందుబాటులోకి వచ్చాయని, మిగిలినవి త్వరలోనే వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి పారిశుద్ధ్యాన్ని గాలికొదిలేసిందని, కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు నాయుడు ఆ పన్నును రద్దు చేశారని గుర్తుచేశారు. నగరంలో రూ.140 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, గతంలో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా తొలగిస్తున్నామని వివరించారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. మంత్రి టీజీ భరత్ చొరవతో కర్నూలులో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌తో పాటు రాష్ట్రంలో చేపట్టిన ఆరు 'వేస్ట్-టు-ఎనర్జీ' ప్లాంట్లలో ఒకదానిని ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. గతంలో వదిలేసిన 5 లక్షల టన్నుల ఘన వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా రీమిడియేషన్ చేస్తున్నామని, స్వచ్ఛ కర్నూలు సాధనకు కార్పొరేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు.

కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ నగరంలో వ్యర్థాల నిర్వహణకు పక్కా ప్రణాళికతో శాస్త్రీయ పద్ధతులు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. పర్వీన్ భాను, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్ల ఖాతాల్లోనే గౌరవేతనం

**గౌరవేతనం చెల్లింపు పై మంత్రి ఎన్ఎండి ఫరూక్, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకూబ్ బాషాతో చర్చించిన అంజద్ భాషా సిద్ధికి..**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్లకు మౌజనులకు చెల్లించే గౌరవేతనం నేరుగా వారి అకౌంట్లోనే జమ అయ్యేలా చూడాలని నంద్యాల జిల్లా ఇమామ్ల సంఘం అధ్యక్షుడు, జమాతే ఉలేమా హింద్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అంజద్ భాష సిద్ధికి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇమామ్లకు మోజన్లకు అందించే గౌరవ వేతనాలపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకూబ్ బాషాతో అంజద్ భాష సిద్ధితో పాటు ఇమామ్లకు, మౌజన్లు చర్చించారు. చాలా మసీదు కమిటీలు ఇమామ్లకు, మౌజన్లకు గౌరవేతనాన్ని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విషయాన్ని మంత్రి, సీఈఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అంజద్ భాష సిద్ధికి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా మసీదులలో ఇమామ్లు, మోజన్లు ఉన్నారని, అంతేకాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా 413 మసీదులలో వారు విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు అయితే ప్రభుత్వం బడ్జెట్ను దృష్టిలో ఉంచుకొని గౌరవేతనం చెల్లించేందుకు 3 నెలలు నుండి 6 నెలలు పడుతుందని చెప్పారు. గౌరవ వేతనం విడుదల చేసిన సందర్భంలో ఇమామ్లకు మోజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవేతనం నేరుగా ఇమామ్లకు, మోజన్లు చెల్లించడం లేదని మసీదు కమిటీ అకౌంట్లో జమ అవ్వడం వల్ల వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం చెల్లించే గౌరవేతనం పూర్తిస్థాయిలో మోజన్లకు, ఇమామ్లకు అందడం లేదని, మసీదు కమిటీ సభ్యులు వారిని మోసం చేస్తున్నారని తెలిపారు. గౌరవ వేతనం చెల్లింపు పై ప్రభుత్వం దృష్టి పెట్టి ఇమాల్ల, మోజన్లు అకౌంట్లో జమ అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.

# విద్యార్థుల భద్రతపై పోలీసుల అవగాహన..

**నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు.**








పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కళాశాలల్లో పోలీస్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రత, శక్తి యాప్, బాలలపై నేరాలు, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతి మహిళ తమ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, శక్తి యాప్ నంబర్ 7993485111 గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులపై నేరాలు లేదా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద మెసేజ్లు, లింకులు, ఫేక్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఓటిపి, బ్యాంక్ వివరాలు, పిన్ తదితర రహస్య సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఎక్కడైనా ఈవ్ టీజింగ్ లేదా ర్యాగింగ్ జరిగితే భయపడకుండా 112 లేదా 100 కు సమాచారం అందించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనం నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేసి వారిని అప్రమత్తం చేయాలని పోలీస్ అధికారులు సూచించారు. విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ మరియు సైబర్ నేరాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# రైతులను అడ్డుపెట్టుకొని తండ్రి కొడుకులు డ్రామాలు



## -శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 : రైతులను అడ్డం పెట్టుకొని తండ్రి కొడుకులు (మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, రవి కిషోర్ రెడ్డి) డ్రామాలు ఆ డుతున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు, తామేదో ఆపద్బాంధవుల్లా రైతులను ఉద్ధరించే విధంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో వాస్తవ పరిస్థితులను వివరించేందుకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం నంద్యాలలో మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్లినో ప్రభావం కారణంగా నీటి ఎద్దడి తలెత్తిందన్న విషయం ప్రజలందరికీ, రైతులకు,మీడియాకు సైతం తెలుసని బుడ్డా పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా బోర్లు బావులు , చెరువులు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని బుడ్డా పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా గత నాలుగు నెలల నుండి కూ టమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంపై దృష్టి సారించి రైతులు వరి పంటలు వేసుకోవద్దు, ఈ కారణంగా అకారణంగా రైతులు నష్టపోవద్దని చెప్పడం జరిగిందని అన్నారు. భగవంతుని దయవల్ల కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల్లో వర్షాలు బాగా కురియడంతో శ్రీశైలంలో ఆశించిన స్థాయిలో నీళ్లు రావడం జరిగిందని అన్నారు. బండి ఆత్మకూరు లో రెండు రోజుల క్రితం రైతులతో సభ నిర్వహించిన ఈ నాయకులు శ్రీశైలంలో నీళ్లు ఎన్ని ఉన్నాయో చెప్పగలిగారా? అంటూ బుడ్డా ప్రశ్నించారు. తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు రైతులను అడ్డం పెట్టుకొని శిల్పా రవి,చక్రపాణి రెడ్డి నాటకాలు ఆడుతున్నారని బుడ్డా అన్నారు. గతంలో స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు హయాంలో పోతిరెడ్డిపాడు ద్వారా రైతులకు నీళు అందిస్తే బీడు భూములుగా ఉన్న పొలాలు సస్యశ్యామలమయ్యాయని అన్నారు. నీటి సౌకర్యం లేక ఎకరా భూమి విలువ 2000 రూపాయల కూడా లేనిపక్షంలో ఎన్టీ రామారావు చలువ వల్ల బీడు భూములు సాగులోకి వచ్చి ఎకరా పొలం విలువ 20 లక్షల రూపాయలకు చేరుకుందని అన్నారు. రైతులు వేసుకున్న పంటలు పాడైపోతే,రైతులు ఆర్థికంగా నష్టపోతే, రియల్ ఎస్టేట్ వ్యాపార బుద్ధితో ఆలోచించే వీళు తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలనే కుటిల మనస్తత్వం శిల్పా కుటుంబాన్నిదని అన్నారు. గతంలో శిల్పా చక్రపాణి రెడ్డి శాసనసభ్యుడుగా ఉన్న పరిస్థితులలో బండి ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశంలో రైతులు వచ్చి సాగు నీళు అడిగితే రబీలో పంటలు వేసుకోమని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. రబీ సీజన్ వచ్చేనాటికి నీళ్లు ఉండే పరిస్థితి ఉండదని, వెలుగోడు రిజర్వాయరులో సరిపడా నీళ్లు ఉండవు అన్న విషయాన్ని గుర్తించలేదన్నారు. పంటలు వేసుకోమని చెప్పి శిల్ప చక్రపాణి రెడ్డి రెండు నెలల పాటు అడ్రస్ లేకుండా పోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో పొలాలకు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆ పార్టీకి చెందిన నాయకులే తనను కలవడం జరిగిందన్నారు. ఈ దశలో పార్టీలకతీతంగా గ్రామాలలో ముఖ్యమైన రైతులందరికీ తీసుకొని కర్నూలుకు వెళ్లడం జరిగిందని అన్నారు. కర్నూలులో డి ఆర్ సి మీటింగ్ జరుగుతున్న సందర్భంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్ కుమార్ ను కలవాలని వెళితే తమను రానీయకుండా పోలీసులను అడ్డం పెట్టడం జరిగిందని బుడ్డా గుర్తు చేశారు. మంత్రి అనిల్ కుమార్ జిల్లా పరిషత్ లో ఉన్నారని తెలిసి అక్కడికి కూడా రైతులతో వెళితే అక్కడ కూడా మంత్రిని కలవ నీయకుండా అడ్డుకున్నారని అన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ లో వచ్చిన నీటిని ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలి అన్న విషయంలో జిల్లాలో అందరం, కలెక్టర్ తో ఇరిగేషన్ అధికారులతో అధికారులతో కలిసి ఒక ప్రణాళిక బద్ధంగా మేజర్ రిజర్వాయర్లను ఏ విధంగా నింపుకోవాలి, శ్రీశైలంలో పోతిరెడ్డి పాడు దగ్గర లెవెల్స్ పర్మిట్ చేసేంత వరకే వాడుకోవాలి. నీళ్లు పర్మిట్ చేసేంత వరకే వాడుకోవాల్సి ఉంటుంది కానీ తర్వాత వాడుకునే వీలు ఉండదని అన్నారు. వీళ్లు మాట్లాడితే మీ గొప్పల కోసం వెలుగోడు రిజర్వాయర్ కు నీళ్లు తీసుకుపోతున్నారని అంటున్నారు. తెలంగాణ పవర్ హౌస్ ద్వారా నాగార్జునసాగర్ కు నీళ్లు ఇస్తున్నారని,ఈ నాయకులు ఈ విధంగా మాట్లాడితే మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నాగార్జునసాగర్ కు ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదని మరో విధంగా మాట్లాడుతున్నారని బుడ్డా అన్నారు. గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణకు నీళ్లు తీసుకుపోలేదా? ఆరోజు మీరంతా గాడిదలు కాస్తున్నారా? అంటూ బుడ్డా విమర్శించారు. కెసిఆర్ జగన్ మోహన్ రెడ్డి మిత్రులు కదా! తెలంగాణకు నీళ్లు తీసుకొని పోతుంటే అప్పుడు మీరు ఎందుకు ఆపలేకపోయారని బుడ్డా అన్నారు. విభజన జరిగినప్పటినుండి కొన్ని సమస్యలు ఉన్నాయి కాబట్టి, ఈ సమస్యల పట్ల అవగాహన లేకుండా రైతులను మోసం చేసేందుకు శిల్పా చక్రపాణి రెడ్డి రవి కిషోర్ రెడ్డి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వీళ్ళ మాయ మాటలు నమ్మి రైతులు మోసపోకండి అంటూ బుడ్డా రాజశేఖర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో రైతు సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తుందన్న విషయాన్ని రైతులు గుర్తించాలని బుడ్డా రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో జిల్లా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలి.

- పర్యాటకుల రాక పెంచేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.
- పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి జిల్లా జీడీపీ వృద్ధికి దోహదపడాలి.
- పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలోని పర్యాటక, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలను అభివృద్ధి చేసి, పర్యాటకుల రాకను పెంచడం ద్వారా జిల్లా జీడీపీ వృద్ధికి దోహదపడేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ప్రాంతీయ పర్యాటక అధికారి ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి సునీల్ కన్నా, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలన్నారు. పర్యాటకుల రాక పెంచేందుకు సాధారణ ప్రతిపాదనలకు పరిమితం కాకుండా స్పష్టమైన లక్ష్యాలు, ఫలితాలతో కూడిన ప్రాక్టికల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యాటక అవకాశాలు, వనరులు, అవసరాలు భిన్నంగా ఉన్నందున ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కొలిమిగుండ్ల, సంగమేశ్వరం, సూర్యనారాయణ స్వామి ఆలయం, నందికొట్కూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి పర్యాటక అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే వసతులు, ఆహార సదుపాయాలు, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాల లభ్యత పర్యాటకుల అనుభవాన్ని ప్రభావితం చేస్తాయని కలెక్టర్ తెలిపారు. పర్యాటక ప్రాంతాలకు సులభమైన రాకపోకలు ఉండేలా రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, సందర్శకులకు అవసరమైన ప్రాథమిక వసతులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

### మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి


పర్యాటక ప్రాంతాల్లో నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్‌లు, లైటింగ్, రన్నింగ్ వాటర్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. సూర్యనంది క్షేత్రంలో సుమారు రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వ్యయంతో చేపట్టిన లైటింగ్ పనులు పూర్తయ్యాయని, మరుగుదొడ్ల నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల జాబితాను సిద్ధం చేసి, సంబంధిత ఎస్‌ఈ, ఆర్‌ఎన్‌ఓలతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు, నిధుల వినియోగ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సిద్ధేశ్వరం ప్రాంతంలో హెల్త్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు అనుకూలమైన ప్రశాంత వాతావరణాన్ని పర్యాటకులకు అందించవచ్చని తెలిపారు.

### పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

పర్యాటక ప్రాంతాల్లో ఫ్లోరింగ్, ఫినిషింగ్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నవాబ్ బంగ్లా పైభాగం దెబ్బతిన్న నేపథ్యంలో సందర్శకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం బయటి ప్రాంతం నుంచి మాత్రమే సందర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల వివరాలు, చారిత్రక ప్రాధాన్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సందర్శకులకు సులభంగా సమాచారం అందేలా క్యూఆర్ కోడ్‌లు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్తీక మాసంలో జిల్లాలో నంది ఉత్సవాలను నిర్వహించే దిశగా సమగ్ర డీపీఆర్‌ను సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా పర్యాటక అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై పాఠశాల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని, తద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను భావితరాలకు పరిచయం చేయాలని కలెక్టర్ సూచించారు.

# సీసీ రహదారులను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి..

పాణ్యం సెప్టెంబర్ 02 పల్లె వెలుగు :



మండలంలోని బలుపనూరు,కౌలూరు రెండు గ్రామాల్లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజీ,సీసీ రహదారులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి గ్రామ నాయకులు శివ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.రెండు గ్రామాలలోని ఆయా కాలనీలో రహదారులు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కానీలావాగు ఉదృతితో గ్రామ ప్రజలు పంట పొలాలకు వెళ్లాలన్న, స్మశాన వాటికకు వెళ్లాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని టిడిపి గ్రామ నాయకుడు శివశంకర్ రెడ్డి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ రాజ్ ఏఈ మోహన్ నాయక్ ను ఎస్టిమేషన్ వేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు.అనంతరం తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని రెండేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధిని కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహసిల్దార్ ప్రవీణ్ కుమార్,సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ రంగ రమేష్, లాయర్ బాబు,గోవర్ధన్ రెడ్డి,దేవదానం, శ్రీనివాసరెడ్డి,అమరసింహా రెడ్డి,మిలిటరీ సుబ్బారెడ్డి , రామ గోవింద్ రెడ్డి ఇతర గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తరలిరండి.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో ఈ నెల 4వ తేదీన నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి



వేడుకలకు భక్తాదులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవ పేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హాజరై శ్రీకృష్ణ గీతోపదేశాన్ని భక్తులకు ఉపదేశిస్తారన్నారు. అలాగే 4వ తేదీ శుక్రవారం ఉదయం మంగళహారతి, తొలి దర్శనం మరియు ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్న ప్రసాద వితరణ, డప్పుల భజన, శ్రీ రాధా గోవిందులకు మహా శంఖాభిషేకం మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహా ప్రసాద వితరణ, అనేక భక్తి సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేదీ శనివారము వైష్ణవ భజన కీర్తనలు, శ్రీ ప్రభుపాద అభిషేకము, వ్యాస పూజ, ప్రవచనము, మధ్యాహ్నం హారతి, 56 రకాల వంటకాల నివేదన, నందనోత్సవ విందు భోజనములు కలవు కావున పలు జిల్లాల నుంచి మరియు నంద్యాల జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణుని సేవకు పాత్రులవధురని కోరుచున్నాము. ముఖ్య గమనిక ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిచే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. శ్రీకృష్ణుని సేవకై ఎవరైనా ఆసక్తి కలిగి విరాళం అందజేయువారు ఇస్కాన్ టెంపుల్ లో మా సిబ్బందిని సంప్రదించవచ్చునని ఆయన కోరారు.

# బ్యాంకులో సిబ్బంది సహకరించలేదని..

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 2 : బండి ఆత్మకూరు సెంట్రల్ బ్యాంక్ లోని



సిబ్బంది తనకు సహకరించలేదని పురుగుల పొడి తాగిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన అనకల రాము (32) తమ బంధువులతో కలిసి బండి ఆత్మకూరులోని సెంట్రల్ బ్యాంకుకు వచ్చాడని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు తెలుసుకునేందుకు ఆధార్ కార్డు తీసుకొని రావాలని బ్యాంకు సిబ్బంది రాముకు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధార్ కార్డు తీసుకుని వచ్చిననంతరం వివరాలు పరిశీలించగా రాముకు సంబంధించి ఖాతా లేదని సిబ్బంది చెప్పినట్లుగా తెలుస్తోంది. తర్వాత మరో ఓచర్ ఆధారంగా వివరాలను పరిశీలిస్తున్న సమయంలో సర్వర్ సమస్య తలెత్తిందని బ్యాంకు సిబ్బంది చెప్పినట్లుగా తెలుస్తోంది. బ్యాంకు సిబ్బంది పని తీరుపై అసహనం వ్యక్తం చేసిన రాము పురుగుల మందు తాగుతానని సిబ్బందిని హెచ్చరించి బయటకు వెళ్లాడని సమాచారం. తర్వాత పురుగుల పొడితో బ్యాంకు వద్దకు వచ్చి, తనకు జరుగుతున్న విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆ ప్రాంతం నుండి ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన రాము పోలీస్ గేట్ వద్ద పడిపోవడంతో, పోలీసులు వెంటనే అతనిని బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించిన మేరకు మెరుగైన వైద్యం కోసం రాముని పోలీసులు 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి: బాధిత కుటుంబానికి కాటసాని రామభూపాల్ రెడ్డి అండ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందిన విషాద



ఘటనలో బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అండగా నిలిచారు. పెద్దపాడు సమీపంలోని రాజీవ్ గృహకల్ప వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వరూప్ కుమార్, గాయత్రి దంపతుల మూడేళ్ల చిన్నారి మృతి చెందడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. కళ్లముందే చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో తీవ్ర శోకంలో మునిగిపోయిన బాధిత కుటుంబ సభ్యులు కాటసాని రామభూపాల్ రెడ్డిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాధితుల పరిస్థితిపై కాటసాని వెంటనే స్పందించారు. బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆయన, ఆ కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకుని భరోసా కల్పించారు. అన్ని విధాలా ఆ కుటుంబానికి తోడుగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు

## జనసేనకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో జనసైనికులు,

దొర్నిపాడు సెప్టెంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జన సేవకుడు పవన్





కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో దొర్నిపాడు గ్రామానికి చెందిన జనసైనికులు ఘనంగా ఆయన పుట్టినరోజు వేడుకలను భాన సంచాలు పేలుస్తూ కేక్ కట్ చేస్తూ ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను దొర్లపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు యనమల తేజ,పగడాలశీలసుబ్బరాయుడు(శీలయ్య)ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారాహి యాత్రతో విజయదుందిబి మ్రోగించి జనుల గుండెల్లో నిలిచి జనాభిమానం పొంది వైఎస్ఆర్సిపిపార్టీని మట్టి కరిపించికూటం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు ప్రతిపక్షాల మాటలను లెక్కచేయకుండా తనదైన శైలిలో పయనిస్తూ యువతను రాజకీయాల్లోనికి ఆహ్వానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని యువతకు పిలుపునిచ్చిన ఏకైక నాయకుడు పవన్ అన్నారు యువజన విభాగంతో పార్టీ బలోపేతం అవుతుందని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో పి సీను, సుబ్బయ్య ,నరసింహ సంజీవ, యశ్వంత్, శివకుమార్ భాస్కర్, ఎరుకలయ్య ,తదితర జనసేనయువవిభాగంనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ సేవలు స్ఫూర్తిదాయకం.. ఘనంగా జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 2 (పల్లె వెలుగు ) జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కడప జిల్లా పోరుమామిళ్ల



మండలం టేకూరుపేట పంచాయతీ, కప్పలపల్లె ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. టేకూరుపేట పంచాయతీలో అంకాల పుల్లయ్య, గాలి శశికుమార్, ఆకుల మునయ్య, కొప్పుల తిరుమల, బుల్లెట్ భాషా, గాలి రమణయ్య, చెప్పల వెంకటేశు తదితరులు పాల్గొన్నారు. అలాగే కప్పలపల్లెలో టీడీపీ యువ నాయకులు కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, యువతకు అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్‌కి ఘన నివాళి... వైసీపీ.

**☛మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహంలో 17వ వర్ధంతి, ఘన నివాళులు .**

**☛ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలించిన వైఎస్సార్ ఆదర్శప్రాయుడు: వైఎస్సార్‌సీపీ నేతలు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. అలాగే నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ సాయిబాబా నగర్, చామకాల్వ సెంటర్లలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

**ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ అబ్జర్వర్ సద్దల సూర్యనారాయణ రెడ్డి,**

రాష్ట్ర సంయుక్త ప్రచార కార్యదర్శి బుల్లెద్దుల రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మాజీ బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్,వైసీపీ జిల్లా డాక్టర్స్ వింగ్ డా. సుబ్బారెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా వైసీపీ లీగల్సేల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య,జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్



రెడ్డి, , జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు, వైసీపీ మండల అధ్యక్షులు బసవేశ్వర రెడ్డి,వైసీపీ జిల్లా సెక్రటరీ దేవానగర్ బాషా,మరియు మాజీ కౌన్సలర్స్, వార్డు ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పి.పి. నాగిరెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలు వర్ణనాతీతమని కొనియాడారు. జలయజ్ఞం ద్వారా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాజెక్టులను నిర్మించి వైఎస్సార్ 'జలయజ్ఞ ప్రదాత'గా నిలిచారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ వంటి విప్లవాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు.నేడు రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంద ని, దీనిపై పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని పి పి నాగిరెడ్డి డిమాండ్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి బాటలోనే నడుస్తూ రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి పాలన అందించారని పేర్కొన్నారు.

మహానేత వైఎస్సార్ ఆశయ సాధనకు, ఆయన చూపిన బాటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: కమ్మరి పార్వతమ్మ

**37వ వార్డులో ఘనంగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం**

**ప్రతి గడపకూ అందుతున్న సంక్షేమ పథకాలు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ అందుతున్నాయని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. బుధవారం 37వ వార్డు పరిధిలోని ఎల్లమ్మ గుడి సమీపంలో గల ఇందిరా గాంధీ బీడీ వర్కర్స్ కాలనీలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులు, మహిళలు, యువత, పేద మరియు మధ్యతరగతి వర్గాల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను కరపత్రాల ద్వారా వివరించారు. స్థానికుల సమస్యలు, వారి అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకుంటూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనకు కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మనియేల్ (గిడ్డయ్య), యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ వలి పాల్గొన్నారు. వీరితో పాటు బూత్ ఇన్‌ఛార్జ్‌లు బాలకృష్ణ, సుబ్బరాయుడు, వెంకటేష్, అనిల్, మధు, అన్వర్, టీడీపీ కార్యకర్త ఎం.రామకృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలలో కొలువైన మహానేత వైఎస్ఆర్.

రుద్రవరం. పల్లె వెలుగు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



లోని ప్రజల హృదయాలలో కొలువైన మహానేత దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి నాయకులు కొనియాడారు. మహానేత వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన రుద్రవరంలోని అమ్మవారి శాల సెంటర్ లో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంధం వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే ఆలమూరు గ్రామంలో పాణ్యం బ్రదర్స్ ఆధ్వర్యంలో నరసాపురం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో బుధవారం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేసుకున్న మహానేత అని కొనియాడారు. పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్ఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేని అని రైతులు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన మహానేత వైయస్సార్ అని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, గృహ నిర్మాణాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాల తోపాటు రైతులకు సాగునీరు అందించిన ఘనత వైఎస్ఆర్ దేనిని గుర్తు చేశారు. ఆ మహానేత అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రతి వైసిపి నాయకుడు కార్యకర్త ఆ మహానేతకు అందించే ఘనమైన నివాళి అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, నరసాపురం మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, దేవగుడి జాకీర్ హుస్సేన్, నెంబర్ వన్ హుసేని, హరి నారాయణ, ఆలమూరు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, శూలం రామిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ జయరాముడు, నరసాపురం కిట్టు, రమణ, మాబు హుస్సేన్, నజీర్ హుస్సేన్, మాజీ జెడ్పిటిసి అన్నలదాసు నరసింహారావు (బాబు) డిష్ భాస్కర్, శ్రీరంగాపురం పామన్న, వైసిపి సోషల్ మీడియా ఖాదర్ భాష తోపాటు ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

---

## పాణ్యం నియోజకవర్గంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR-2026) గడువు పెంపు

**☛సెప్టెంబరు 10 వరకు అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ**

**☛అక్టోబరు 9న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**

**☛సద్వినియోగం చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి విజ్ఞప్తి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎ×=-2026) కార్యక్రమానికి సంబంధించిన సవరించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. 01.07.2026 నాటికి అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించే దిశగా దరఖాస్తుల గడువును పొడిగించినట్లు పాణ్యం ఓటరు నమోదు అధికారి (జు=ూ) మరియు కర్నూలు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ముఖ్యమైన తేదీలు: అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ: 31.07.2026 నుండి 10.09.2026 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం: 31.07.2026 నుండి 05.10.2026 వరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణ: 09.10.2026 ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, వివరాల్లో తప్పులు ఉన్నవారు లేదా నూతనంగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరులు తమ పరిధిలోని దీూా (బూత్ స్థాయి అధికారి), ూజు=ూ లేదా జు=ూ కార్యాలయాలను సంప్రదించి గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# పల్లె వెలుగు జర్నలిస్టుపై చిందులు.

## నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆటోనగర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై గత రెండు రోజులుగా పల్లె వెలుగు దినపత్రికలో శీర్షికలు ప్రచురణ అయిన విషయం పాఠకులకు విధితమే . ఈ విషయంపై కొంతమంది వ్యక్తులు మీకు దమ్ము ధైర్యం ఉంటే మేము కూడా చెప్పిన విధంగా మీ పేపర్లో ప్రచురిస్తావా ? అని కొంతమంది వ్యక్తులు ఫోన్ చేసి చిందులు వేయడం జరిగింది. మేము వాయిస్ ఇస్తాం, పేర్లు ఇస్తాం, మీ పేపర్లో మేము చెప్పిన వారి పేర్లు ప్రచురిస్తారా అంటూ ఫోన్లు చేశారు. కచ్చితంగా ప్రచురిస్తాం. పల్లె వెలుగు జర్నలిస్టుపై చిందులు వేయడం కాదు, నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్. ఆటోనగర్లో అవినీతికి పాల్పడుతున్న వారి పేర్లు తెలిపితే పేపర్ సత్తా ఏంటో చూపిస్తాం. నీవు తట్టుకోగలవా ? దమ్ము ధైర్యం ఉంటే ఆటోనగర్లో ఎవరెవరు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారో వాళ్ళ పేర్లు బహిరంగంగా ప్రకటిస్తే బహిరంగంగా మేము పేపర్లో వేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరిగింది. నీవు ప్రూఫ్ చూపించాల్సిన అవసరం లేదు. నీ వాయిస్ ఏ మాకు ప్రూఫ్. నీవు మాట్లాడిన వీడియో మాకు ప్రూఫ్. ఆటోనగర్లో జరిగిన అక్రమాలపై పేపర్లో ప్రచురిస్తే నీవు ఉలిక్కిపడడం ఏంటి ?. గుమ్మడికాయలు దొంగా




అంటే భుజాలు తరుముకున్నట్లు ఉంది నీ వ్యవహారం. పల్లె వెలుగు దినపత్రిక అన్యాయాలు, అక్రమాలు జరిగిన చోట ధైర్యంగా ముందుకు వెళుతుంది సాక్షాలతోనే పేపర్లో ప్రచురిస్తామని సవినయంగా తెలుపుచున్నాము. నీకు దమ్మొంటే ఆటోనగర్లో అవినీతికి పాల్పడిన వారి పేర్లు తెలిపితే వాటిని ప్రచురించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం.

# నీట్ లో సీటు సాధించిన బూజునూరు గ్రామానికి చెందిన కుమ్మరి గణేష్ ..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా





గడివేముల మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన కుమ్మరి మద్దిలేటి, మహేశ్వరమ్మ దంపతులది పేద కుటుంబం. తల్లిదండ్రులు గ్రామంలో చిన్న కిరాణం వ్యాపార నిర్వహిస్తూ వారికి నలుగురు సంతానం గాక వీరందరూ స్థానికంగా గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరీ స్కూల్లో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పట్టుదల సంకల్పంతో తల్లిదండ్రులసహకారంతో పెద్ద కుమారుడు ఎల్లా మహేష్ ప్రస్తుతం రైల్వేలో లోకో పైలట్ గా పనిచేస్తున్నాడు. రెండవ కుమార్తె మౌనిక ఎం ఎల్ హెచ్ పి గా ఉద్యోగం నిర్వహిస్తుంది. మూడవ కుమార్తె జ్యోతిర్మయి గతంలో నీట్ లో ఉచిత సీటు సాధించి శాంతిరాం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు చివరగా నాలుగవ కుమారుడు కుమ్మరి గణేష్ ,ఇంటర్ బైపీసీ లో 945 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. ప్రస్తుతం జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలో ఫలితాల్లో 720 మార్కులకు గాను 514 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 72150 ర్యాంకును రాష్ట్రస్థాయిలో 2158 ర్యాంకు సాధించి విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఉచిత విద్యకు అర్హత సాధించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తెచ్చాడు. దీంతో అతని చదువులో ఉన్న పట్టుదల నైపుణ్యాన్ని స్థానిక గ్రామస్తులతో పాటు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు విద్యార్థులు గడివేముల శ్రీ రాజరాజేశ్వరి స్కూల్లో అభ్యసించడం ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు ఎదగడంలో ఈ స్కూలునకు ఒక ప్రత్యేకత ఉందని చెప్పుకో దగ్గ విషయం. నీట్ లో సీటు సాధించిన గణేష్ కు స్కూల్ కరస్పాండెంట్ రామేశ్వరరావు ,రాఘవేంద్రరావు స్కూలు యాజమాన్యం నలుగురు విద్యార్థులు మా స్కూల్ నందు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగినందుకు స్కూల్ యాజమాన్యం, బూజునూరు గ్రామంలోని ప్రజలు విద్యార్థికి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నేటి రాజకీయాలకు స్ఫూర్తి డిప్యూటీ సీఎం

**☛ఆర్ఎస్ గాజులపల్లెలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ☛జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున**

**మహానంది, పల్లె వెలుగు** నేటి రాజకీయాలకు స్ఫూర్తిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిలుస్తారని జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పవన్ కు శుభాకాంక్షలు తెలిపి శ్రేణులకు, అభిమానులకు, చిన్నారులకు పంచిపెట్టారు. జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ముందుకు సాగుతున్నారన్నారు. తన ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన, పేదవాడి బతుకు బాగుండాలనే ఆలోచన ఒక్కటే పవన్ మదిలో మెదులుతూ ఉంటుందన్నారు. జీవితంలో ఎన్నో కష్ట, నష్టాలను ఎదురొడ్డి,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు.ఎన్నో ఓటములు ఎదురైనా,విజయం కోసం ముందుకు సాగి, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుల్లో పవన్ కళ్యాణ్ ఒకరని, ప్రజాసేవకు అంకితమవ్వాలనే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారన్నారు.2024 సార్వత్రిక



ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీతో కలిసి పోటీచేసిన జనసేన వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిందని తెలిపారు.ఈ విజయం వెనుక పవన్ కళ్యాణ్ కఠోర శ్రమ దాగి ఉందన్నారు.ఈ పుట్టినరోజు ఆయనకే కాదు,పవన్ అభిమానులకు ఎంతో ప్రత్యేకం అన్నారు. పవన్ కళ్యాణ్ నీ స్ఫూర్తిగా తీసుకొని ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆయన బాటలోనే సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బోనాసి ప్రసాద్, సురేష్ బాబు,



వెంకటేష్ శివ ప్రసాద్, బోనస్ వెంకటేష్, కళ్యాణ్,బ్రహ్మయ్య గౌడ్, బోనాసి వేణు, దీవెన్,కే ప్రసాద్,కే నవీన్,వెంకట రాజు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ జన్మదినోత్సవంతో హొళగుందలో కూటమి సందడి

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 02 జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి 55వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని





హొళగుంద బస్టాండ్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కూటమి నాయకులు కలిసి కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వీరన్ గౌడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న గొప్ప నాయకుడని అన్నారు. యువతలో చైతన్యం తీసుకురావడంలో, ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న నిబద్ధత ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి రాష్ట్ర అభివృద్ధికి పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

పవన్ కళ్యాణ్ గారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని అందించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులను కూడా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, టీడీపీ మండల కన్వీనర్ డా. తిప్పయ్య గారు, ఎస్. పాంపాపతి గారు, యరిస్వామి గారు, జనసేన మండల కన్వీనర్ అశోక్ గారు, బీజేపీ మండల కన్వీనర్ ప్రసాద్ గారు, టీడీపీ మండల కో–కన్వీనర్ జాకీర్ గారు పాల్గొన్నారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు ధిడి వెంకటేష్ గారు, బుడగజంగాల రామాంజినేయులు గారు, ద్వారకనాథ్ గారు, టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ గారు, సింధువలం మాలి గారు, కన్నయ్య గారు, జనసేన నాయకులు బగోడి సీను గారు, చిన్నయాట మలయ్య గారు, పెనేష్, వెంకటేష్, తరుణ్, ప్రకాష్, ఈరన్న, రవి, మహేష్ గారితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కూటమి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### బెంగళూరు--అమరావతి ఆరు లైన్ల రహదారిలో కీలక ఘట్టం..

# పోరుమామిళ్ల టన్నెల్ ప్రారంభం!

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 2 ( పల్లె వెలుగు)బెంగళూరు నుండి అమరావతికి నిర్మాణం





అవుతున్న ఆరు లైన్ల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా పోరుమామిళ్ల మండలం రజాసాహెబ్ పేట సమీపాన మ్యాక్స్ ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు చేపట్టిన రోడ్డు ఎడమ మొదటి సొరంగ మార్గం పనులు పూర్తి దశకు రావడంతో మ్యాక్స్ ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్లు ఫణి కుమార్ రెడ్డి, రాజు ఆధ్వర్యంలో బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ ఆఫీసర్ (=గా) హరికృష్ణ హాజరయ్యారు.టన్నెల్ రోడ్డు సొరంగ మార్గంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ టన్నెల్ పనులను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని కష్టసాధ్యమైన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మ్యాక్స్ ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. టన్నెల్ నిర్మాణ పనులలో పనిచేస్తున్న ఇంజనీర్లను, అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలను అందించారు. జియాలజిస్ట్ విశ్వకర్మకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్లు ఫణి కుమార్ రెడ్డి, రాజు మాట్లాడుతూ టన్నెల్ నిర్మాణ పనులు కష్టసాధ్యమైనప్పటికీ వేగవంతంగా చేస్తున్నమన్నారు. ఫారెస్ట్ అనుమతులు రావడం కొంత ఆలస్యమైనప్పటికీ పనులను వేగవంతంగా చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ మాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. టన్నెల్ నిర్మాణ పనులను 900 కోట్ల రూపాయలతో ప్రారంభించామని ఇప్పటికీ 450 కోట్లు మేర ఖర్చు చేచామన్నారు.చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పనులను వేగువంతంగా చేసి 2027 మార్చి నాటికి పూర్తి చేసి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారికి అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పిడి అశోక్ కుమార్ రెడ్డి, ఒంగోలు జిల్లా పిడి అనిల్ కుమార్ రెడ్డి, టిఎల్ రమేష్, జియాలజిస్ట్ విశ్వకర్మ, ప్లానింగ్ మేనేజర్లు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com